ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 10.06.2026 సమయం:13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్నికల్లో ఎన్నికై ఈరోజుతో దేశ చరిత్రలోనే అత్యంత సుదీర్ఘకాలం పదవిలో కొనసాగిన ప్రధానమంత్రిగా రికార్డు సృష్టించారు.

2. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేయనున్నారు.

3. ప్రజల మౌలిక అవసరాలైన విద్య, వైద్యం కోసం ఎంతయినా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

4. ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్న మొహర్రం ప్రధాన ఊరేగింపునకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

---------------------------------------

**ప్రధాని రికార్డ్**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజుతో దేశ చరిత్రలోనే ఎన్నికల్లో ఎన్నికై అత్యంత సుదీర్ఘకాలం పదవిలో కొనసాగిన ప్రధానమంత్రిగా రికార్డు సృష్టించారు. గడిచిన 4వేల 399 రోజులలో, భారతదేశం అన్ని రంగాలలో పరివర్తనను చూసింది. దీనితో భారతదేశ చరిత్రలోనే అత్యంత సుదీర్ఘకాలం సేవాలందించిన ప్రధానమంత్రిగా మోదీ నిలిచారు. దశాబ్దానికి పైగా ఆయన నాయకత్వం, సేవ, దేశ నిర్మాణానికి మైలురాయిగా నిలుస్తోంది. ఆర్థిక వృద్ధి, డిజిటల్ పరివర్తన

నుండి మౌలిక సదుపాయాల విస్తరణ, సామాజిక సాధికారత, బలమైన ప్రపంచ ఉనికి వరకు, అభివృద్ధి, పౌర సంక్షేమంపై నిరంతర దృష్టితో ఈ ప్రయాణం రూపుదిద్దుకుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు భారతదేశం ఒక ప్రముఖ వృద్ధి చోదకంగా ఆవిర్భవించడం ఈ కాలంలోని ఒక ముఖ్య లక్షణంగా నిలిచింది. సంస్కరణలు, ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలు, తయారీ రంగ వృద్ధి, సంస్థలకు మద్దతు వంటివి కొత్త అవకాశాలను సృష్టించడంలో.. ప్రపంచ వేదికపై భారతదేశ స్థానాన్ని బలోపేతం చేయడంలో సహాయపడ్డాయి.

**డెస్క్**

---------------------------------

**రేవంత్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో ప్రత్యేకంగా పోస్ట్ చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ ఇప్పుడు వాస్తవరూపం దాల్చిందని, భారతీయులందరి సమిష్టి ఆకాంక్షకు సమాధానమే భారత్ ఫ్యూచర్ సిటీ అని ట్వీట్ చేశారు. రాబోయే రోజుల్లో మన దార్శనికతను ఆచరణలోకి తీసుకువచ్చే ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రధాన కార్యాలయాన్ని ఈ రోజు మనం ప్రారంభించి, అంకితం చేయబోతున్నామని పేర్కొన్నారు.

**డెస్క్**

------------------------------------

కోమటిరెడ్డి శంకుస్థాపన

ప్రజల మౌలిక అవసరాలైన విద్య, వైద్యం కోసం ఎంతయినా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండలో ఉర్దూ ప్రాథమిక పాఠశాలకు భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు.

**పీటీసీ - నల్గొండ**

-------------------------------

**గవర్నర్ విషెస్ టు పీఎం**

దేశ చరిత్రలో అత్యధిక కాలం ఎన్నికైన ప్రధానమంత్రిగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంపై దేశ ప్రజలు ఉంచిన విశ్వాసానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. జాతీయ ప్రయోజనాల పరిరక్షణలో కేంద్ర ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని గవర్నర్ పేర్కొన్నారు.

**డెస్క్**

-----------------------------------

బండి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని మహా శక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నరేంద్ర మోదీ పేరుపై అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం బండి సంజయ్ మీడియా తో మాట్లాడుతూ...

**బైట్ - బండి సంజయ్ కుమార్**

**పీటీసీ - కరీంనగర్**

--------------------------------

రామచందర్ రావు

తెలంగాణలో సుమారు 13 లక్షల కోట్ల విలువైన అబివృద్ధి పనులు మోదీ ప్రభుత్వం చేపట్టి నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు తెలిపారు. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ అత్యధికంగా పదవిలో కొనసాగి రికార్డు సృష్టించిన సందర్భంగా, హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో మూడు పుస్తకాలను విడుదల చేశారు.

**MSM**

----------------------------------

**మొహర్రం**

ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్న మొహర్రం ప్రధాన ఊరేగింపునకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మొహర్రం ఏర్పాట్లపై  మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీతో కలిసి వివిధ శాఖల అధికారులు, మత పెద్దలతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ, మొహర్రం కార్యక్రమాలు జరిగే ఆశూర్‌ఖానాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, రోడ్లు, డ్రైనేజీ మరమ్మతులు, హైమాస్ట్ లైట్లు, తాగునీరు, పారిశుద్ధ్య ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**డెస్క్**

--------------------------------------

**వికారాబాద్ జిల్లా**

ప్రధానమంత్రి మోదీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవన విధానంలో మార్పులు తీసుకొస్తున్నాయని వికారాబాద్ జిల్లాకు చెందిన విద్యావేత్త యు రమేష్ కుమార్ అన్నారు. దేశంలో అత్యధిక కాలం పనిచేసిన ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ చారిత్రక రికార్డును అధిగమించిన సందర్భంగా రమేషం ఆకాశవాణితో మాట్లాడుతూ...

**బైట్.. యు రమేష్ కుమార్ విద్యావేత్త**

**పీటీసీ – వికారాబాద్**

--------------------------------------

**మోదీ మహబూబ్ నగర్**

నరేంద్ర మోడీ ప్రభుత్వం.. 12 ఏళ్లుగా రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందని... మహబూబ్ గర్ కు చెందిన చెన్నప్ప యాదవ్ తెలిపారు. ఆకాశవాణికి ఆయన మాట్లాడుతూ.....

**బైట్ - చెన్నప్ప**

**పీటీసీ – మహబూబ్ నగర్**

--------------------------------

**పెద్దపల్లి బైట్**

ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో దేశంలో అనేక రంగాల్లో మార్పులు కనిపించాయని పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన ఎంబీఏ విద్యార్థిని శ్రీలయ అన్నారు. ఆకాశవాణితో ఆమె మాట్లాడుతూ...

**బైట్ - శ్రీలయ**

**పీటీసీ – పెద్దపల్లి**

-----------------------------------

భద్రాద్రి

ప్రజల సంక్షేమం కోసం అనేక బృహత్తర కార్యక్రమాలు చేపట్టి.. ప్రధానమంత్రి మోదీ.. ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆత్మ నిర్భర భారత్ జిల్లా కన్వీనర్ గొడుగు శ్రీధర్ అన్నారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ...

**బైట్ - శ్రీధర్**

**పీటీసీ – భద్రాద్రి**

------------------------------------

**సిరిసిల్ల బైట్**

నరేంద్ర మోదీ వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందాయని, రాజన్న సిరిసిల్ల జిల్లా పోశెట్టిపల్లి గ్రామానికి చెందిన తోట శేఖర్ చెప్పారు.

**బైట్ - శేఖర్**

**పీటీసీ – సిరిసిల్ల**

---------------------------------

**పెద్దపల్లి రైలు**

ఒకప్పుడు రైల్వే ప్రయాణం అంటే కేవలం గమ్యస్థానానికి చేరుకోవడం మాత్రమేనని కానీ ఇప్పుడు వందే భారత్ వంటి ఆధునిక రైళ్లతో వేగం, సౌకర్యం, భద్రత కలిగిన ప్రయాణంగా మారిందని పెద్దపల్లి జిల్లాకు చెందిన రైల్వే ఉద్యోగి నరేష్ పేర్కొన్నారు.

**బైట్ - నరేష్**

**పీటీసీ – పెద్దపల్లి**

-----------------------------------------

**మహబూబాబాద్ బైట్**

నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 సంవత్సరాలుగా దేశానికి సుపరిపాలన అందుతున్నదని మహబూబాబాద్ జిల్లాకు చెందిన హెల్ది మల్లయ్య గౌడ్ అన్నారు.

**బైట్ - మల్లయ్య గౌడ్**

**పీటీసీ - మహబూబాబాద్.**

-----------------------------

జగిత్యాల బైట్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుపరిపాలన పై జగిత్యాల జిల్లా కు చెందిన సతీష్ తన అభిప్రాయాన్ని ఆకాశవాణితో పంచుకున్నారు

**బైట్ సతీష్**

**పీటీసీ - జగిత్యాల**

--------------------------------

**వనపర్తి బైట్**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక పరిపాలనపై వనపర్తి జిల్లాకు చెందిన వారణాసి కల్పన తన అభిప్రాయాన్ని ఆకాశవాణితో పంచుకున్నారు.

**బైట్ వారణాసి కల్పన**

**పీటీసీ వనపర్తి**

-----------------------------------

**వర్షం**

ఆసిఫాబాద్ జిల్లాలో సిర్ పూర్ టీ మండలంలో నిన్న రాత్రి 12.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో పలు ప్రాంతాల్లో చెట్లు విరిగి పడ్డాయి. వాటిని ఆయా పంచాయతీల అధికారులు తొలగించి వాహనాల రాకపోకలను పునరుద్దరిస్తున్నారు.

**పీటీసీ – ఆసిఫాబాద్**

------------------------------------

**భారతీ రాజా**

నటుడు, దర్శకుడు పద్మశ్రీ భారతీరాజా మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు చలనచిత్ర రంగంలో తనదైన ముద్ర వేసిన భారతీరాజా దర్శకుడిగా, నటుడిగా విశేష ఖ్యాతి గడించారని ముఖ్యమంత్రి గుర్తుచేసుకున్నారు.

**పీఎస్**

---------------------------

**డ్రంక్ అండ్ డ్రైవ్**

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బి గితే సిబ్బందిని ఆదేశించారు.

**పీటీసీ - సిరిసిల్ల**

-----------------------------------

**దుండిగల్**

భారత వాయుసేన అకాడమీ, దుండిగల్‌లో 217వ కోర్సు సంయుక్త గ్రాడ్యుయేషన్ పరేడ్ ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్నారు. ఈ పరేడ్‌కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై సమీక్షించనున్నారు.

**డెస్క్**

---------------------------------